



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జనవరి 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## బ్రాండ్‌గా తెలంగాణ!

**ట్రాఫిక్ నుంచి డ్రగ్స్, గంజాయి నియంత్రణ వరకూ**
**అన్నింట్లో మన రాష్ట్రం ప్రత్యేకతను చాటాలి**
**ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు**
**వాటిని క్రోఢీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది**
**పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి**
**ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ టెక్నాలజీని వాడాలి**
**ఒకే గొడుగు కిందకు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి**
**ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసాను కల్పించాలి**
**పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**



హైదరాబాద్, జనవరి 2 : "రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోఢీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. న్యాయం విషయంలో పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. "ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 'షీ టీమ్'లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు

(మిగతా 2వ పేజీలో)



### పరిమితులు లేకుండా
## రైతుభరోసా

**ఎకరాల పరిమితి లేదు.. ఐటీ చెల్లింపుదారులకూ వర్తింపు**
**పంటలు వేసిన రైతులకే పథకం.. 14 నుంచి జమ!**
**రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలున్న భూములకు బంద్**
**భరోసా కోసం అన్నదాతలు దరఖాస్తు చేసుకోవాల్సిందే**
**పంటలు వేసినట్లు ధ్రువీకరించుకున్న తర్వాతే చెల్లింపులు**
**అవకతవకలకు అవకాశం లేకుండా శాటిలైట్ మ్యాపింగ్**
**5, 6, 7 తేదీల్లో గ్రామసభలు.. దరఖాస్తుల స్వీకరణ**
**కీలక అంశాలు ప్రతిపాదించిన మంత్రివర్గ ఉపసంఘం**
**రేపు నిర్వహించే క్యాబినెట్ భేటీలో తుది నిర్ణయం**

హైదరాబాద్, జనవరి 2 : రైతుభరోసా పథకం కింద లబ్ధి పొందాలంటే రైతులు ఇక తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సిందే! ఎన్ని ఎకరాల్లో పంటలు వేస్తే అన్ని ఎకరాలను ఆ దరఖాస్తులో పొందుపర్చాలి! ఉదాహరణకు పదెకరాలున్న రైతు, ఏడెకరాల్లో పంటలు వేస్తే ఆ వివరాలే పొందుపర్చాలి! పంటలు వేసినట్లుగా ధ్రువీకరించుకున్న తర్వాతే రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందనుంది. ఇన్ని ఎకరాలకు మాత్రమే పెట్టుబడి సాయం అంటూ రైతుభరోసాపై ఎలాంటి పరిమితి విధించే అవకాశాలు కనిపించడం లేదు. అయితే దున్నేవారికి మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించింది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉండేందుకు సాగు చేసిన పంటలను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించాలనీ ప్రతిపాదించింది. ప్రభుత్వ ఉద్యోగులైనా, ప్రైవేటు ఉద్యోగులైనా, ఆదాయపు పన్ను చెల్లింపుదారులైనా పంటలు సాగుచేస్తే పెట్టుబడి సాయాన్ని అందించాలని ప్రతిపాదించారు. గురువారం సచివాలయంలో మంత్రులు

(మిగతా 2వ పేజీలో)


### ఈడీ విచారణకు బీఎల్ఎన్‌రెడ్డి డుమ్మా



**కొంత సమయం కావాలంటూ ఈ-మెయిల్**
**నేటి విచారణకు రాలేనన్న అరవింద్‌కుమార్ మరోసారి పిలుస్తామని ఈడీ జవాబు**

### భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చాక నిర్మాణ అనుమతులా?

**అధికారులపై చర్యలు తీసుకోండి: హైకోర్టు**



### మూసీమూటల వేట, లగచర్ల లడాయిని ఎదుర్కొన్నాం..

**అవినీతి కాంగ్రెసును**
**గద్దెదించేదాకా పోరాడదాం**
**గులాబీ శ్రేణులకు**
**కేటీఆర్ పిలుపు**



## ఉచితంగా సన్నబియ్యం!

**2.81 కోట్ల మంది రేషన్ కార్డుదారులకు వర్తింపు**
**ఈ దిశగా ఆలోచన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**ప్రస్తుతం ఇస్తున్న బియ్యం ధర కిలో రూపాయి**
**తినేది 15 శాతం.. అమ్ముకుంటున్న మిగతావారు**
**రేపటి మంత్రివర్గ సమావేశంలో చర్చించే చాన్స్**



హైదరాబాద్, జనవరి 2 : రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం అందించాలని యోచిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు ప్రస్తుతం కిలో బియ్యం రూ.1చొప్పున పంపిణీ చేస్తున్నారు. అంటే.. ఒక కుటుంబంలో 5 మంది సభ్యులుంటే... ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున 30కిలోల బియ్యానికి వినియోగదారులు రూ.30 చెల్లిస్తున్నారు. మిగతా మొత్తన్ని ప్రభుత్వమే భరిస్తోంది. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. అయితే, రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచనలో ఉంది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని యోచిస్తోంది. పండిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేస్తే బియ్యం నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనీసం రెండు నెలల పాటు నిల్వ చేశాకే ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడానికి కొంత సమయం పట్టనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు, కొత్త రేషన్ కార్డుల జారీపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సన్న బియ్యం పథకాన్ని వెంటనే ప్రారంభిస్తారా? లేక కొత్త కార్డులు జారీ చేసి.. ఆ తర్వాత

(మిగతా 2వ పేజీలో)



## సుదీర్ఘకాలం విచారణా?

**దర్యాప్తు పేరుతో నిందితుల స్వేచ్ఛను అడ్డుకోలేం**
**ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న**
**బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**
**4 నెలల్లో దర్యాప్తు పూర్తవుతుంది: ప్రభుత్వ లాయర్**

న్యూఢిల్లీ, జనవరి 2: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్న బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో తిరుపతన్న పాత్రపై సుదీర్ఘకాలంపాటు దర్యాప్తు కొనసాగడం సరికాదని తెలిపింది. దర్యాప్తు పేరుతో పిటిషనర్ స్వేచ్ఛను అడ్డుకోలేమని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న తిరుపతన్న.. తనకు బెయిల్ మంజూరు చేయాలని తొలుత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ తిరస్కరణకు గురి కావడంతో గతేడాది అక్టోబర్ 20న సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. రాష్ట్రప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కేసుపై గురువారం

(మిగతా 2వ పేజీలో)

## మీ అవినీతి చూస్తే సిగ్గేస్తోంది!

**ఏసీబీకి పట్టిస్తా.. సంగతి చూస్తా! ఎన్నిసార్లు చెప్పినా మారరా?**
**సస్పెండ్ చేస్తే మళ్లీ 4 నెలల్లో చేరొచ్చనుకుంటున్నారేమో..**
**అలాంటి ఆటలు సాగనివ్వను!.. అవినీతి సొమ్మునంతా కక్కిస్తా**
**రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు మంత్రి పొంగులేటి హెచ్చరిక**

హైదరాబాద్, జనవరి 2 : "రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతిని చూస్తే సిగ్గేస్తోంది. ఎన్ని సార్లు చెప్పినా మీరు మారడం లేదు. ఇంకొన్ని రోజులు చూస్తా. తీరు మార్చుకోకపోతే నేనే ఏసీబీకి పట్టిస్తా. మీ సంగతి చూస్తా. మళ్లీ ఉద్యోగంలోకి రాకుండా బయట నిలబెడతా" అని రాష్ట్ర రెవెన్యూబీ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. రిజిస్ట్రేషన్ శాఖ గురించి మాట్లాడాలంటేనే సిగ్గేస్తోందని, ఇకనైనా మారాలని, ప్రజలకు మేలు చేసేలా పని చేయాలని మంత్రి హితవు పలికారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది ఆగస్టు 25న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా తానే సమావేశం అయ్యానని పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్లు, ఉన్నతాధికారులు అంతా సమావేశానికి వచ్చారని.. అప్పుడు



(మిగతా 2వ పేజీలో)

# పరిమితులు లేకుండా రైతుభరోసా



భట్టి, శ్రీధర్‌బాబు, పొంగులేటి, కోమటిరెడ్డి సమావేశమై ఈమేరకు కీలక ప్రతిపాదనలు చేశారు. శనివారం (4వ తేదీ) నిర్వహించనున్న క్యాబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనలపై చర్చించి.. రైతుభరోసా పథకం విధివిధానాలను అధికారికంగా ప్రకటించనున్నారు. బీడు భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలున్న భూములకు రైతుభరోసా ఇవ్వరు! ఈనెల 5, 6, 7 తేదీల్లో క్షేత్రస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. సంక్రాంతి నుంచి అంటే.. ఈనెల 14వ తేదీ నుంచి యాసంగి రైతుభరోసా పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఆ రోజు నుంచి నెలరోజుల పాటు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం తాలూకు డబ్బులు పడతాయి. ధరణి రికార్డుల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగుభూమి ఉంది. గత ప్రభుత్వం ప్రతి సీజన్ (వానాకాలం, యాసంగి)లో కూడా కోటిన్నర ఎకరాలకు రైతుబంధు పంపిణీ చేసింది. ఎకరానికి రూ. 5 వేల చొప్పున గత ప్రభుత్వం చెల్లించగా... ఈ ప్రభుత్వం ఎకరానికి రూ. 7,500 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిధులు దుర్వినియోగమయ్యాయని, సాగుచేయని భూములు, రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు, స్థిరాస్తి వెంచర్లు చేసిన భూములకు కూడా రైతుబంధు చెల్లించటంతో ప్రజాధనం దుర్వినియోగ మైందనే విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఈ లెక్కలు కూడా వెల్లడించింది. పంటలు సాగుచేయని భూములకు గత ప్రభుత్వం రూ. 21,284 కోట్లు చెల్లించిందని అసెంబ్లీలో ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. రైతుభరోసా పథకానికి మార్గదర్శకాలు కొత్తగా రూపొందించాలని భావించిన ప్రభుత్వం... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించి, ప్రజాభిప్రాయాలను సేకరించింది. తాజాగా డిసెంబరు 29న ఉపసంఘం సభ్యులు సమావేశమై ఎవరికి ఇవ్వాలి? ఎవరికి ఇవ్వొద్దు? అని అంశాలతోపాటు క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ప్రజల అభిప్రాయాలపై చర్చించారు. వ్యవసాయ భూముల జాబితాలో ఉన్నప్పటికీ... పంటలు సాగుచేయకపోతే రైతుభరోసా ఇవ్వొద్దని, పంటలు సాగుచేస్తే మాత్రం రైతు భరోసా ఇవ్వాల్సిందనే ఆలోచనకు ఉపసంఘం సభ్యులు వచ్చారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులకు కూడా ఇవ్వాలా? వద్దా? పీఎం- కిసాన్ నిబంధనలను ఏమేరకు పరిగణనలోకి తీసుకోవాలి? అనే అంశాలపై గురువారం నిర్వహించిన ఉపసంఘం సమావేశంలో చర్చించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, చైర్మన్లు... తదితర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు (జీతాలు పొందేవారు, పెన్షనర్లు), ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులకు పీఎం- కిసాన్ పథకంలో పెట్టుబడి సాయం అందటంలేదు. తొలుత ఈవర్గాలకు రైతుభరోసా ఇవ్వొద్దనే ఆలోచన చేసినప్పటికీ.. క్షేత్రస్థాయి నుంచి వస్తున్న అభిప్రాయాలను సేకరించిన తర్వాత... ఈ కేటగిరీల్లో ఉన్నవారికి కూడా పెట్టుబడి సాయం ఇవ్వాలని గురువారం నిర్వహించిన భేటీలో చర్చించి కేబినెట్‌కు సిఫారసు చేశారు. రాష్ట్ర మంత్రి వర్గం కూడా ఆమోదిస్తే... పంటలు సాగుచేయని భూములకు తప్ప... మరే ఇతర షరతులు ఉండవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ధరణి లెక్కల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగు భూమి ఉంది. వానాకాలం సీజన్‌లో గరిష్ఠంగా 130 లక్షల(1 కోటి 30 లక్షల) ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేస్తున్నారు. అంటే 20 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయటంలేదు. ఈ లెక్క ప్రకారం చూస్తే... 20 లక్షల ఎకరాల భూమి సాగుకు యోగ్యంగా లేనట్లు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు, స్థిరాస్తి వెంచర్ల జాబితాల్లో ఈ భూమి ఉన్నట్లు స్పష్టమవుతోంది.



# మూసీమూటల వేట, లగచర్ల లడాయిని ఎదుర్కొన్నాం..

**అవినీతి కాంగ్రెసను గద్దెదించేదాకా పోరాడదాం**

**గులాబీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ మూసీలో మూటలవేట నుంచి లగచర్ల లడాయి వరకూ అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన గట్టిగా నిలబడి ఎదుర్కొన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గతేడాది కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులు పోరాట స్ఫూర్తిని కనబరిచారని.. హామీల ఎగవేత, మోసపూరిత చర్యలను అడ్డుకోగలిగామన్నారు. ప్రభుత్వం తీరుపై మన పోరాటాన్ని ఇలాగే కొనసాగిద్దాం... నిరసనలు చేపడుతూనే రానున్న రోజుల్లో మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. అంటూ గురువారం 'ఎక్స్'వేదికగా పార్టీ శ్రేణులకు కేటీఆర్ సందేశం పంపారు. బీఆర్ఎస్ పోరాటం వల్లే అదానీ ఆశజూపిన రూ.100కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందని, లగచర్ల లడాయి.. యావత్‌దేశం ముందు నియంతృత్వ కాంగ్రెసను దోషిగా నిలబెట్టిందన్నారు.

**పదేళ్ల తెలంగాణ ప్రగతిలో ఫూలే దంపతుల స్ఫూర్తి: కేసీఆర్**

తెలంగాణ ఏర్పడ్డాక పదేళ్ల సామాజిక ప్రగతి ప్రస్థానంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయిఫూలే దంపతుల స్ఫూర్తి ఇమిడి ఉందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని మహిళా సాధికారత, వారి విద్య కోసం ఆ దంపతులు చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజల జీవన విధానంలో గుణాత్మక మార్పు, వారి హక్కులు కాపాడటం కోసం త్యాగాలు చేసిన భారతీయ మహనీయుల్లో మహాత్మా ఫూలే దంపతులు ముందు వరుసలో ఉంటారని కేసీఆర్ కొనియాడారు.



## పార్టీ పటిష్టతకు నిరంతరం పాటు పడాలి: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

శంకర్‌పల్లి: జనవరి 02: (వార్త మిర్రర్): పార్టీ పటిష్టతకు నిరంతరం పాటుపడాలని బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ నాయకులు కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వానికి భయపడొద్దని తెలిపారు. కలిసిన వారిలో మహమ్మద్ ఎజాస్, అశోక్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

# నేటి నుండి 5 వ తేదీలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

**నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇల్లు వెంటనే పంపిణీ చేయాలి**

**సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్**



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : జిల్లావ్యాప్తంగా జనవరి 3,4,5 తేదీలలో నిర్మాణం అయినా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ జిల్లా లో డబుల్ బెడ్రూమ్స్ 8155 మంజూర అయినాయని వాటిలో కేవలం 1010 మాత్రమే ప్రజలకు స్వాధీనం చేశారని అన్నారు. మిగిలిన ఇండ్లు ఏ స్థితిలో ఉన్నాయో వాటిని పరిశీలించడానికి సిపిఎం ఆధ్వర్యంలో మండల కమిటీలు వివిధ గ్రామాలు పర్యటనలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నవి వాటిని పూర్తి కావడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమిటని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో సుమారు 20 మండలాల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రజల నుండి 30 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 8155 ఇండ్లను మంజూరు చేసింది. ప్రస్తుతం వెయ్యి పదిమందికి లబ్ధిదారులకు ఇల్లు స్వాధీనం చేశారు. మిలిగిన ఇండ్ల దగ్గర రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి , కరెంట్ వంటి మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నవో పరిశీలించి, పూర్తి చేసి ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తయి ఎంపిక చేయని ప్రాంతాలలో వెంటనే లాటరీ ద్వారా ఎంపిక చేసి లబ్ధిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. జనవరి3,4,5, తేదీలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల చోట పరిశీలించి 6వ తేదీ ఆర్డిఓ, తాసిల్దార్ లకు వినతి పత్రాలు లబ్ధిదారుల తో ధర్నాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిన వాటికి మౌలిక వసతుల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసి ప్రజలకు పంపిణీ చేసి ఆదుకోవాలని వారన్నారు లేనియెడల జనవరి 26 తర్వాత పూర్తయిన వాటికి పేదలకు స్వాధీనం చేయడానికి సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణ చేపడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు.



# దీక్ష విరమణ ఇష్టం లేదా?

**దల్లేవాల్‌ను ఆస్పత్రికి ఎందుకు తరలించలేదు?..**


**నచ్చజెప్పడంలో పంజాబ్ ప్రభుత్వం విఫలం: సుప్రీంకోర్టు అసంతృప్తి**

**చికిత్స పొందుతూ నిరసన కొనసాగించవచ్చని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, జనవరి 2: నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగజ్జీత్ సింగ్ దల్లేవాల్‌ను ఆస్పత్రికి తరలించనందుకు సుప్రీంకోర్టు గురువారం పంజాబ్ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. రాజీ పడొద్దన్నట్టుగా ప్రభుత్వ వైఖరి ఉంద ని వ్యాఖ్యానించింది. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దల్లేవాల్ గత ఏడాది నవంబరు 26 నుంచి పంజాబ్-హరియాణా సరిహద్దులోని కౌనడీ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. దల్లేవాల్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను మంగళవారం (డిసెంబరు 31)లోగా ఆస్పతికి తరలించాలని గత నెల 20న సుప్రీంకోర్టు ఆదేశించింది. అవసరమైతే శిబిరం సమీపంలో తాత్కాలిక ఆస్పత్రి ఏర్పాటు చేయవచ్చని, కావాలనుకుంటే అక్కడ దీక్ష కొనసాగించుకోవచ్చుని తెలిపింది. ఈ ఆదేశాలు అమలు కాకపోవడంతో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌ల ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే దీక్ష కొనసాగించుకోవచ్చన్న విషయాన్ని దల్లేవాల్‌కు అర్థమయ్యేలా నచ్చజెప్పడంలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని వ్యాఖ్యానించింది. పైగా సుప్రీంకోర్టే నిరాహార దీక్ష అపాలని ఆదేశాలు ఇచ్చిందంటూ కొందరు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రైతు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించింది. దీనిపై పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్ సమాధానం ఇస్తూ చికిత్సలు చేసుకోవాల్సిందిగా దల్లేవాల్‌ను మధ్యవర్తులు నచ్చజెప్పుతున్నారని తెలిపారు. చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తేనే వైద్య సేవలు పొందుతానని దల్లేవాల్ అంటున్నారని తెలిపారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి మేం కమిటీ వేసిన విషయాన్నయినా చెప్పారా?" అని అడిగారు. ఏజీ బదులిస్తూ ఆ కమిటీ శుక్రవారం రైతులతో చర్చలు జరుపుతుందని తెలిపారు. తదుపరి విచారణను ధర్మాసనం సోమవారానికి వాయిదా వేసింది. కాగా, రైతుల ఆందోళనపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మీడియా ప్రశ్నించినప్పుడు.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్చలు జరుపుతామని తెలిపారు.

**మోదీని కలిసిన గాయకుడు దిల్జిత్**

ప్రధాని మోదీని పంజాబీ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మోదీ, దిల్జిత్ భేటీకి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ సందర్భంగా గాయకుడు దిల్జీత్‌పై మోదీ ఎక్స్ వేదికగా ప్రశంసలు కురిపించారు. అతడు ప్రజల హృదయాలను గెలిచాడని, దిల్జిత్ అనే పేరును సార్థకం చేసుకున్నాడని ప్రశంసించారు. మరోపక్క ప్రధాని నుంచి తాను ఎంతగానో స్ఫూర్తి పొందానని గాయకుడు దిల్జిత్ కొనియాడారు. అయితే ప్రధాని మోదీతో దిల్జిత్ భేటీ కావడంపై రైతు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చాక నిర్మాణ అనుమతులా?

## అధికారులపై చర్యలు తీసుకోండి: హైకోర్టు

హైదరాబాద్, జనవరి 2 : శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసిన తర్వాత ఆ పరిధిలోని భూముల్లో ఇంటి నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారని హైకోర్టు ప్రశ్నించింది. అలాంటి అధికారులకు శిక్షపడాలని అభిప్రాయపడింది. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలానికి చెందిన రాళ్ల శ్రీనివాసాచారి ప్రాజెక్టు కింద పోతున్న తన భూమికి పరిహారం ఇప్పించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ వినోద్‌కుమార్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ.. భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్థానిక అధికారుల అనుమతులు పొంది పిటిషనర్ నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించింది. సంబంధిత అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# సుదీర్ఘకాలం విచారణా?

జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. రాష్ట్రప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా, పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే హాజరయ్యారు. సిదార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ కోర్టు ఆదేశాల మేరకు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న కీలక నిందితుడని చెప్పారు. ట్యాపింగ్‌కు పాల్పడడంతో పాటు సాక్ష్యాలను ధ్వంసం చేయడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. గత ప్రభుత్వ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, న్యాయమూర్తుల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని తెలిపారు.గతేడాది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగానే ట్యాపింగ్ ఆధారాలను ధ్వంసం చేశారని వివరించారు. పిటిషనర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ తిరుపతన్న తొమ్మిది నెలలుగా జైలులో ఉన్నారని, ఆయన పాత్రపై ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని తెలిపారు. ఇంకా జైలులో ఉంచడం సరికాదని చెప్పారు. తప్పనిసరైతేనే జైలులో ఉంచాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణకు ఇంకెంత కాలం పడుతుందో రాతపూర్వకంగా తమకు తెలపాలని, తిరుపతన్న పాత్రపై ఇప్పటి వరకు చేసిన దర్యాప్తు వివరాలు సమర్పించాలని అడిగింది. లూథ్రా సమాధానం చెబుతూ విచారణ పూర్తయ్యేందుకు మరో నాలుగు నెలలు సమయం పడుతుందని తెలిపారు. అఫిడవిట్ దాఖలుకు సమయం కావాలని కోరారు. దీంతో తదుపరి విచారణను ఈ నెల 27కు కోర్టు వాయిదా వేసింది.



# విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే

## జిల్లా బిఆర్ఎస్ నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని, సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా, సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ,ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని తెలిపారు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, మహిళల సకలహక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది అని అన్నారు,సమాజంలోని కులతత్వం, పురుషాధికత్యం, ధోరణులు కలిగిన చాలామంది పీడిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అని ఆమెని కొనియాడారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

**కడ్తాల్ గ్రామంలో**
**విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు**



ఆమనగల్ జనవరి 2 వార్త మిర్రర్ : కడ్తాల్ మండలంలోని కడ్తాల్ గ్రామపంచాయతీలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మాజీ ఐపీఎస్ అధికారి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయి చంద్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ వైద్య శిబిరంలో సుమారు 652 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, కొప్పు కృష్ణ, నర్సింహ్మా, రామచంద్రయ్య, సిద్దిగారి సురేష్, మార్చ శేఖర్, పాండు, జగదీష్, తిరుపతి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా కామ్రేడ్ ఎ. బి బర్దన్ 9వ వర్ధంతి




దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : సీపీఐ జాతీయ అగ్రనేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మతోన్మాద గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కమ్యూనిస్టు ముద్దు బిడ్డ,నిస్పర్థ నాయకులు, తన చివరి శ్వాసవరకు ప్రజా సమస్యలపై నిరంతర పోరాట యోధుడు ,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకై యావత్ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని రగిలించిన అమరజీవి కామ్రేడ్ ఎ. బి బర్దన్ 9వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహా రెడ్డి అనంతరం మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,వలమల్ల ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి జులూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు ఎండి మైనోద్దీన్,కిన్నెర యాదయ్య, నూనె వెంకటేశ్వర్లు,పట్టణ సహాయ కార్యదర్శులు పగిళ్లా బుచ్చయ్య, తోటపల్లి నగేష్,నాయకులు అలమోని మల్లయ్య,ఏషామోని మల్లేష్, కందుకూరి శ్రీను,కొండోజు ఆనంద చారి,బొడ్డుపల్లి గెల్వయ్య,రాజమల్లయ్య,పెరుమాడ్ల లాలయ్య,జక్కా కృష్ణారెడ్డి,శ్రీరామదాసు పాండు, గోరటి శ్రీను,కానుగుల యాదయ్య,టి మధు,బక్కయ్య, జానకిరాములు,టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ కార్మికుల హామీలు అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**



కొండ మల్లేపల్లి జనవరి 02 వార్త మిర్రర్ : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉపాధి హామీకి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలశీతల కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారి ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు . లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ముఖ్యంగా భూమిలేని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి హామీలో వంద రోజులు పొందిన వారై ఉండాలి ఆధార్ కార్డు భూమి పట్టా పాస్ బుక్ ఆధారంగా 12 వేల రూపాయల పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి దీని మూలంగా వ్యవసాయ కార్మికుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటుంది ఇలాంటి పరిస్థితుల్లో విధివిధానాలు రూపొందించి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి, ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 రూపాయలు ఇవ్వాలి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని కోరుతున్నాము. లబ్ధిదారులను కుదించే చర్యలకు స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది భూమిలేని పేదలు ఉన్నారని అందులో కేవలం 10 లక్షల మందికి సరిపోను బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించారు మొదటి విడతలు 600 కోట్లు ఇచ్చి రెండో విడతలు మిగిలిన డబ్బు ఇస్తామంటున్నారు మొత్తం లబ్ధిదారులకు ఇస్తే 4800 కోట్లు అవుతుందని ఈ మొత్తం డబ్బును కేటాయించి లబ్ధిదారులకు పరిహారం అందించే విధంగా చూడాలని ఆయన అన్నారు ఉపాధి హామీలో కనీస వేతనాలు అమలు జరగటం లేదు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు పనులు కల్పించడం లేదు పని ప్రదేశాల్లో సౌకర్యాలు లేవు కొత్త జాబ్ కార్డులు ఇవ్వలేదు ఉన్న జాబు కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కువగా ఉండి పని దినాలు తక్కువ పొందుతున్నారు వ్యవసాయంలో యాంత్రికరణ పెరిగింది భూమిలేని పేదలు వలసలు పోతు పనులు చేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారని, తెలియజేశారు ఉపాధి హామీ పథకానికి వంద రోజులకు లింకు పెట్టి లబ్ధిదారుల ఎంపిక విధానంలోనే లోబోయిష్టంగా ఉన్నదని ఆధార్ బ్యాంకు అకౌంట్ కు ఆన్లైన్ మాస్టర్ కు లింకు పెట్టి చాలామంది పేదలను పనికి దూరం చేస్తున్న దుస్థితి నెలకొన్నదని విమర్శించారు. అలాగే ఒంటరి మహిళలు వికలాంగుల గ్రూపులకు పని కల్పించడం లేదు ఉపాధి హామీని బలహీనంగా అమలుపరుస్తూ 12 వేల రూపాయలకు లబ్ధిదారుల ఎంపిక లింకు చేయడం అంటేనే లబ్ధిదారులను కుదించడం అని అర్థమవుతుందని ఒంటరి మహిళలకు వికలాంగులను ఈ పథకానికి దూరం చేయడమే ఉపాధి హామీలు యావరేజ్ పని దినాలు 40 రోజులు మాత్రమే ఉన్నాయని పేద వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధితో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, జిల్లా కమిటీ సభ్యులు పోలే యాదయ్య, మండలి లక్ష్మమ్మ, వెంకటయ్య కూన్రెడ్డి వెంకటేశ్వర్లు. సిపిఎం మల్లేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు కే చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్ ఐద్వా సంఘం మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ రైతు సంఘం నాయకులు కావాలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ చారి గిరిజన సంఘం నాయకులు ఎం చందు నాయక్ రాము నాయక్ కొర్ర దినేష్, చరణ్ నాయక్ కెవిపిఎస్ నాయకులు ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడితో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలదారులు

**చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 02 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి వారి మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం. స్వాములు యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్, ఇరుముడితో కేరళలోని శబరిమలై వెళ్తున్న అయ్యప్ప మాలదారుల సందర్భాన్ని పురస్కరించుకొని మాలదారులను సన్మానించి, అయ్యప్ప స్వామి దర్శనంతో క్షేమంగా రావాలని, అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్, గురు స్వాములు, చెరుకు అశోక్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి రవి గౌడ్, చే వగోని మహేష్ గౌడ్,కళ్లెం నాగరాజుగౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్, చెరుకు రాముగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, మల్లేశంచారి,ఉష్కాగుల నాగరాజు గౌడ్, సన్నిచారిఅయ్యప్ప సప్పిడి శేఖర్ రెడ్డి, గంట నరేందర్,మార్గం శేఖర్,మాలధారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భారతదేశంలో 95 లక్షల సభ్యత్వ నమోదు కలిగిన తెలుగుదేశం పార్టీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 02 : చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సామాన్య మానవులకు గ్రామాలలో ప్రజల సంక్షేమం ప్రజల అభివృద్ధి బాగు కొరకు పనిచేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నది. ఇప్పటివరకు భారతదేశంలో 95 లక్షల సభ్యత్వ నమోదు జరిగిందంటే అతి బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ కోటికి పైగా సభ్యత నమోదు కార్యక్రమానికి లక్ష్యంగా పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ పాల్గొన్నారు. మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ, తేజ,మారగోని జంగయ్య గౌడ్, అంజయ్య గౌడ్,సాయి రెడ్డి, రామిరెడ్డి, శంకరయ్య గౌడ్,చిన్నఅంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు



ఎల్బీనగర్ 2 జనవరి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావుకు సూచించారు



## ఎమ్మెల్యే బాలు నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎర్ర కృష్ణ జాంబవ్

దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నాడు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ను కాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంబవ్. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంబావ్ మాట్లాడుతూ ఏ నూతన సంవత్సరం అందరు జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని వారి లక్ష్యాలు నెరవేరాలని ఆయన అన్నారు. వారితో పాటు యువ నాయకులు మోయిన్ పాషా బుర్ర వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా స.హ.చట్టం రక్షణ సమితి ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో స్వెటర్లను అందజేసిన సమాచార హక్కు రక్షణ సమితి సభ్యులు**

అచ్చంపేట జనవరి 02 వార్త మిర్రర్ : కొల్లాపూర్ పట్టణంలో స్థానిక విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వృద్ధమాతలకు శీతాకాల స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని వారన్నారు. పుట్టినరోజు సందర్భంగా వృద్ధమాతల ఆశీర్వాదాలు గొప్ప విషయమని వారి సమక్షంలో ఈ పుట్టినరోజుకు వేడుకలు సభ్యులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు సుకుమార్ ప్రకాష్ మైనుద్దీన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2 : రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ యందు రాయికల్ మండల తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూమ్, సంఘం ప్రెసిడెంట్ ఏనుగు ముత్యం రెడ్డి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య , డైరెక్టర్లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మి నారాయణ, నిమ్మల భారతి శేఖర్ రెడ్డి, మల్యాల జలపతి, కొసరి మహేష్, రొట్ల గంగరాజు, సంఘ సెక్రటరీ ఎల్లాల చంద్రశేఖర్, ఆర్ఐ పద్మయ్య, సంఘ సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి -సావిత్రిబాయి పూలే

**స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని, సావిత్రిబాయి పూలే ఆమె అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య, కులమత భేదాలకు అతీతంగా, సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ,ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని తెలిపారు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, మహిళల సకలహక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది అని అన్నారు,సమాజంలోని కులతత్వం, పురుషాధికత్యం, ధోరణులు కలిగిన చాలామంది పీడిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అని ఆమెని కొనియాడారు స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




## కల్వకుర్తి

# కల్లు యమకిక్కిస్తుంది

■ తెల్లవారు జామునుంచే కల్లు కోసం పరుగులు ■ నిషేధిత కరకాలు వాడుతున్నట్లు ఆరోపణలు
■ కల్లుకు బానిసైన సామాన్య ప్రజలు ■ నిద్ర మత్తులో ఎక్సైజ్ అధికారులు

కల్వకుర్తి జనవరి 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- స్వేచ్ఛమైన చెట్టు కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.శరీరంలో ఉన్న రోగాలను సైతం బయటకు వెళ్లదీస్తాయి. కల్లు గీత కార్మికులకు ఓ వృత్తి. ఈ వృత్తి లో నాలుగు రాళ్లు సంపాదించుకోవడం జీవనం సాగించడం జరిగేది. ఇది ఒకనాటి నానుడి కథ కానీ నేడు కల్లు విక్రయమనేది గీతా కార్మికుల చేతుల్లో లేదు. కల్లు విక్రయం మాఫీయ చేతుల్లోకి వెళ్ళడంతో స్వేచ్ఛమైన కల్లు కాస్త కల్తీకల్లు అయ్యింది.ఇది లిక్కర్ వ్యాపారాన్ని తలదన్నేలా తయారైంది. వ్యాపారం చేసుకునేవారికి చేసుకున్నంత రాబడిగా ఉంది. అదేవిధంగా దీనికి సంబంధించిన ఎక్సైజ్ అధికారులకు భారీగానే ముడుపులు మూడుతున్నట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి.ఇదే కోవలోకి కల్వకుర్తి పట్టణం,పరిసర గ్రామాలోకి కల్తీకల్లు వచ్చింది.కల్వకుర్తి ల్లోని కల్తీకల్లు యమకిక్కిస్తున్నది. ఇక్కడి కల్లు అంటే తెలియనివారు0డరు. కల్లుకు బ్రాండ్ గా కల్వకుర్తి మారిందంటే ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఆడ,మగ అనే తేడా లేకుండా చివరకు అరుపదులు నిండిన వృద్ధుల వరకు ఈ కల్వకుర్తి కల్లు సుపరిచితం కాగా తెల్లవారుజామునుంచే కల్లు కోసం కల్వకుర్తిలో కల్లుకు బానిసలై పరుగెడుతున్నారు. ఇందులో ఏం కలుపుతారో తెలియదు కానీ మిగతా కల్లు కంటే ఈ కల్లు భలే మత్తునిస్తుంది.ఇది బహిరంగ రహస్యం కల్వకుర్తి కల్లు కు బానిసై ఎంతోమంది అనారోగ్యం పాలైన దాఖలాలు అనేకమున్నాయి. గ్రామస్తులు కల్తీ కల్లు కు బానిసై ప్రతిరోజు సాయంకాలంలో తెప్పించుకొని త్రాగడం జరుగుతుంది. కల్తీ కల్లు త్రాగడం వల్ల రెండు నుంచి మూడు రోజులు మత్తులోనే ఉండడం గమనార్హం. ఈ కల్తీ కల్లు వల్ల ఆయా కుటుంబాలలో నిత్యం తగాదాలు జరుగుతున్నాయని కల్తీ కల్లు కాంపౌండ్ల పై అధికారులు దృష్టి సాధించలేకపోవడం వల్ల యదేచ్ఛగా విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయని పలువురు అంటున్నారు. ఇదంతా జరుగుతున్న ఎక్సైజ్ అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి కల్తీ కల్లును అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ సోదరి కల్వకుంట్ల కవిత ను తన నివాసంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాను ::: బిజెపి నాయకులు.. పల్లగూర్ల కృష్ణారెడ్డి



కల్వకుర్తి జనవరి 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం కుర్మిద్ధ తండాకి చెందిన బిజెపి పార్టీ కార్యకర్త గోపి అన్న మొద్రించ్చ కిషన్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకున్న గ్రామ అధ్యక్షుడు పుల్లగూర్ల కృష్ణారెడ్డి తక్షణమే స్పందించి ఆర్థిక సహాయంగా రూ”3000 రూపాయలు అందించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని అధైర్య పడవద్దనని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ గౌడ్,పడకల్ కృష్ణ,సైదులు గౌడ్,పర్వతాలు, ఆంజి తదితరులు పాల్గొన్నారు.




## మాతృదేవోభవ అనాధల ఆశ్రమంలో తన పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రముఖ యువ వ్యాపారవేత్త రాపర్తి సంతోష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామవాసి ప్రముఖ యువ వ్యాపారవేత్త రాపర్తి సంతోష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీశ్రీశ్రీ సహస్ర లింగేశ్వర దివ్య క్షేత్రం, మాతృదేవోభవ అనాథుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రాపర్తి సంతోష్ గౌడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధులకు, దివ్యాంగులకు, అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు, ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవ చేస్తున్న రాపర్తి సంతోష్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమానికి ముందుకు వచ్చి అనాథల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు ఆశ్రమ నిర్వాహకులు



## జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ జనవరి 31 వరకు అమలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2 : జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జనవరి 1 నుండి 31 వరకు అంటే ఈనెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జగిత్యాల జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు సహకరించగలరని సూచించారు.



## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాయికల్ మండలం నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2 : ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాల జిల్లా లోని అల్లిపూర్ నూతన మండలం కొరకు ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి దాన్ని వేగవంతం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు రాయికల్ మండల నాయకులు మునిసిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, అల్లీపూర్ మాజీ ఎంపీటీసీ బాలె చంద్ర శేఖర్, అయోధ్య మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, వేముల సతీష్ లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పోలే లోకేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు పోలే లోకేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో విఫలమైందని, ప్రజల్లో పూర్తి వ్యతిరేకతతో ఉందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరవేస్తామని కేటీఆర్ తో తెలిపారు యువజన నాయకులు పోలే లోకేష్ ఇట్టి విషయానికి కేటీఆర్ సానుకూలంగా స్పందించి, ఇప్పటినుంచే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారని అన్నారు



## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డె లింగాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘ%శీ% నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. అందులో అద్యక్షులుగా ఈదుల లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల శ్యామ్, కోశాధికారిగా మారంపల్లి రమేష్, కార్యదర్శిగా వడ్లూరి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా సిపల్లి లచ్చయ్య, మారంపల్లి నరేష్, ఉప్పుగండ్ల ఆనందం, గడ్డం నరసయ్య, పంగ సురేష్, వడ్లూరి రాజేశం, సిపెల్లి రాజేశం, వడ్లూరి గంగరాజంలను ఎన్నుకున్నారు.

## కేరళ ఉత్సవాల్లో కళాకారుడు గంగాధర్ నాయక్‌కు ఆహ్వానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2 : భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్య కల్చరల్ సెంటర్ నుండి జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి చెందిన గంగాధర్ నాయక్ యొక్క బృందానికి ఆహ్వానం పలికింది. కేరళ కోజికోడ్ సర్గాలయ ఇంటర్నేషనల్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ 2025 కు గాను తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రదర్శన ఇవ్వటానికి ఈనెల 5న 15 మంది యువతీ యువకులకు ఆహ్వానం పలకగా దేవరకొండ నుండి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల కు చెందిన పలువురు యువ కళాకారులను గంగాధర్ నాయక్ తీసుకెళ్లడం జరుగుతుంది. గిరిజన సాంప్రదాయమైన బంజారా నృత్యం మరియు బతుకమ్మ బోనాల నృత్యం ప్రదర్శన ఇవ్వబోతున్నామని గంగాధర్ నాయక్ తెలిపారు. వీరి యొక్క బాధ్యులుగా జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగ శేఖర్ సారధ్యంలో గంగాధర్ నాయక్ బాధ్యత వహిస్తూ వెళ్లడం జరుగుతుంది. కాగా పలువురు రాష్ట్ర ఖ్యాతిని చాటి రావాలని శుభాకాంక్షలు తెలిపారు.



## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు గర్షమోహన్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 2: రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యను బీజేపీ కిసాన్ మోర్చ కార్యదర్శి గర్ష మోహన్ విధ్యానగర్ లోని బీసీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## సిఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆదం సంతోష్ కుమార్, ఆదం సృజన్ కుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 2 : నూతన సంవత్సర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ ఆదం సంతోషకుమార్, ఆయన కుమారుడు, ఎన్ఎస్ యూఐ నాయకులు ఆదం సృజన్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కిలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా సీఎంను శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.